# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.09.11.2024.**

**రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటన నేపథ్యంలో ఏర్పాటుచేసిన బందోబస్త్ ను స్వయంగా పర్యవేక్షించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.**

**అదునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని బందోబస్తు నిర్వహణ**

ఈ రోజు ది.09.11.2024 తేదిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "విజయవాడ – శ్రీశైలం మధ్య ప్రయోగాత్మకంగా చేపట్టనున్న సీ ప్లేన్ సర్వీసు"ను విజయవాడలోని పున్నమి ఘాట్ నుండి "స్కై మీట్స్ సీ" పేరుతో సీ ప్లేన్ డెమో కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్య అతిధిగా పాల్గొని స్కై మీట్స్ సీ కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు పున్నమిఘాట్ పరిసర ప్రాంతాలలో కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగింది. అదేవిధంగా ప్రజలకు లా & ఆర్డర్ మరియు ట్రాఫిక్ పరంగా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు, బందోబస్తు ఏర్పాట్లలో సిబ్బంది ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించడం జరిగింది.

ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ గారు వినూత్నంగా లైవ్ డ్రోన్ కెమెరాలు ఆధునాతన కెమెరాల ద్వారా పూర్తి కార్యక్రమాన్ని పున్నమిఘాట్ సమీపంలో ఏర్పాటు చేసిన మినీ కామాండ్ కంట్రోల్ (ఫాల్కాన్ వాహనం) ద్వారా పర్యవేక్షిస్తూ బందోబస్తు నిర్వహణలో ఎప్పటికప్పుడు అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలకంగా వ్యవహరించారు.

* * *